మహా ఘనత వహించిన

## రాజర్షి మల్లవరపు ప్రకాష్

విశాఖపట్నం అగ్ర పీఠాధిపతుల

అనుమతితో ముద్రింపబడెను



ప్రతులకు :

**గురుశ్రీ జాకబ్ కరచిర**

డైరక్టర్, పాస్టరల్ సెంటర్, మహారాణిపేట,

విశాఖపట్నం - 530 002






# మరియ దళము

# మరియ దళము

## ఆరంభ జపములు

ఒకరు : (స్లీవ గుర్తు)

అందరు : పిత, పుత్ర, పవిత్రాత్మనామమున ఆమెన్.

ఒకరు : పవిత్రాత్మదేవా ! వేంచేసిరండి. మీ విశ్వాసుల హృదయములను నింపి, వారియందు మీ ప్రేమాగ్నిని రగిలించండి. తండ్రీ! మీ పవిత్రాత్మను పంపండి మీ విశ్వాసులు మరల సృజింపబడెదరు.

అందరు : మరియు భూప్రజలను వారు నూతన పరచెదరు.

ఒకరు : **ప్రార్థించుదము:-** మా తండ్రియైన దేవా! మీ పవిత్రాత్మ వరములను ఈ ప్రపంచముపై క్రుమ్మరించండి. సువార్తాబోధను ప్రారంభించుటకు మీ పవిత్రాత్మను మీ ఆదిమ శ్రీసభపైకి పంపితిరి. అదే పవిత్రాత్మ మీ



విశ్వాసుల హృదయముల ద్వారా ఈ ప్రపంచములో ఆపనిని కొనసాగించునట్లు చేయుమని మా ప్రభువైన ఏసు క్రీస్తు ద్వారా వేడుకొనుచున్నాము.

అందరు : ఆమెన్

ఒకరు : ఓ ప్రభూ! నా పెదవులను తెరువండి.

అందరు : నా నాలుక మీ కీర్తిని ప్రకటించును.

ఒకరు : ఓ దేవా! నాకు సహాయముగా నుండండి

అందరు : ఓ దేవా! త్వరగా నాకు సహాయపడండి.

ఒకరు : పిత, పుత్ర, పవిత్రాత్మకు మహిమ కలుగును గాక!

అందరు : ఆదిలో కలిగినట్లు ఇప్పుడును, ఎప్పుడును, సదా కాలము కలుగును గాక. ఆమెన్.

### జపమాల

**సంతోష దేవ రహస్యములు** (సోమ, శనివారము)

1. గాబ్రియేలు దూత మరియమ్మ గారికి మంగళ వార్త చెప్పుట

2. దేవమాత ఎలిజబేతమ్మను సంధించుట.

3. యేసు పుట్టుక.

4. దేవమాత బాలయేసును దేవాలయములో కానుకగా ఒప్పగించుట.

5. దేవమాత కనపడకపోయిన బాలయేసును దేవాలయములో కనుగొనుట.

**దుఃఖ దేవ రహస్యములు** (మంగళ, శుక్రవారము)

1. యేసు ఒలివేతుతోపులో రక్త చెమట చెమర్చుట.
2. యూదులు యేసును రాతిస్తంబమునకు కట్టి కొట్టుట.
3. యూదులు యేసు తిరు శిరస్సున ముండ్ల కిరీటము పెట్టికొట్టుట.
4. యేసు స్లీవను మోసికొని పోవుట.
5. యేసు స్లీవమీద కొట్టబడి మరణము పొందుట.

**మహిమ దేవ రహస్యములు** (బుధ, ఆదివారము)

1. యేసు ఉత్థాన మగుట.
2. యేసు మోక్షారోహణమగుట.
3. పవిత్రాత్మ సర్వేశ్వరుడు అపోస్తులుల మీద వేంచేయుట.



4. దేవమాత ఆత్మ శరీరములతో మోక్షమున కెత్తబడుట.
5. దేవమాత పరలోక, భూలోకరాజ్ఞిగా స్థాపింపబడుట.

**వెలుగు (దివ్యజ్యోతి) దేవరహస్యములు** (గురువారం)

ప్రపంచ కతోలిక క్రైస్తవుల ఆనవాయితీగా జపిస్తున్న (సంతోష, దు:ఖ, మహిమ) జపమాల దేవ రహస్యాలతో పాటు వెలుగు దేవ రహస్యాలను గురువారము జపించవలెనని పరిశుద్ధ పాపుగారు ప్రకటించి యున్నారు.)

1. యేసు ప్రభువు యోర్దాను నదిలో జ్ఞాన స్నానము పొందుట.
2. యేసు ప్రభువు కానా పెళ్ళి మహోత్సవములో తన్నుతాను బహిరంగ పరచుకొనుట.
3. మారు మనసు పొంది దైవరాజ్యమును గూర్చి ప్రకటించండని యేసు పలుకుట.
4. యేసు ప్రభువు దివ్య రూపమును దాల్చుట.
5. యేసు ప్రభువు దివ్య సత్ప్రసాదమును స్థాపించుట.

## కృపారస జపము

అం: కృపారసముగల మాతయై యుండెదు. రాజ్ఞీ వందనము. మా జీవమా, మా మధురమా! మా శరణమా! వందనము. పరదేశులమై యుండెదు మేము ఏవయొక్క బిడ్డలము మిమ్ముజూచి మొరపెట్టు చున్నాము. ఈ కన్నీటి కనుమయందు ప్రలాపించి యేడ్చుచు, మిమ్ము జూచి నిట్టూర్పు విడుచు చున్నాము. అందు వలన మా కొరకు మనవి చేసెడు తల్లి! మీ దయ రసముగల కన్నులను మా మీద త్రిప్పనవధరించండి - ఇదిగాక ఈ పరదేశము గడచిన తరువాత - ఆశీర్వదింప బడిన మీ గర్భఫలమగు జేసునాధుని ప్రత్యక్షమైన దర్శనమును మా కియ్య నవధరించండి. కృపగల్గిన తల్లి! దయారసము గలిగిన తల్లి-ఓ మధురమైన కన్యమరియమ్మ.



ఒకరు : ఏసు ప్రభుని దివ్య వాగ్దానములకు మేము పాత్రులమగునట్లు

అందరు : సర్వేశ్వరుని యొక్క పరిశుద్ధమాతా! మా కొరకు ప్రార్థించండి.

ఒకరు : <u>ప్రార్థించుదము</u>:- ఓ సర్వేశ్వరా! మీ ఏకైక కుమారుడు తమ జీవితము, మరణము, పునరుత్థానముల ద్వారా మాకు నిత్యజీవ రక్షణ బహుమానములను సంపాదించి యున్నారే! ఇట్టి ఈ పరమసత్యములను జపమాల ద్వారా ధ్యానించి మననము చేసికొనిన మేము, ఆసత్యములు నెరవేరు నట్లు నడుచుకొనుటకు, అవి వాగ్దానము చేయు రక్షణను పొందుటకు ఆ క్రీస్తు ప్రభువు ద్వారానే మాకు దయచేయుమని బ్రతిమాలు చున్నాము.

అందరు : ఆమెన్

ఒకరు : ఏసు ప్రభుని మిక్కిలి పరిశుద్ధ హృదయమా!

అందరు : మా మీద దయగానుండండి.

ఒకరు : కన్య మరియమ్మ నిష్కళంక హృదయమా !

అందరు : మా కొరకు వేడు కొనండి

ఒకరు : తిరు కుటుంబీకులైన పునీత యోసేపుగారా !

అందరు : మా కొరకు వేడు కొనండి

ఒకరు : సౌవార్తికులైన పునీత యోహాను గారా !

అందరు : మా కొరకు వేడు కొనండి

ఒకరు : పునీత లూయి మరియ మాంటు పోర్టుగారా !

అందరు : మా కొరకు వేడు కొనండి

(ఇక్కడితో ముగించదలచినచో స్లీవ గుర్తు వేసికొనవలెను. పిత, పుత్ర, పవిత్రాత్మనామమున ఆమెన్)

**<u>మరియ దండకము</u> (కతేనాజపము)**

(సమావేశము మధ్యలో చెప్పవలెను ప్రతి సభ్యుడు ప్రతి దినము చెప్పితీరవలెను)



**<u>ఆరంభ ఆలాపన</u> (అంటిఫోన్) :-**(పర..6:10)

అందరు : ఉషస్సు వలె చూపట్టుచు, ఈమె చంద్రబింబము వలె సుందరముగా ఉన్నది. సూర్యబింబము వలె తేజోవంతముగా ఉన్నది. బారులు దీరిన సైన్యము వలె భీకరముగా ఉన్నది. ఈమె ఎవరు ? (పర. గీ.6:10)

**<u>స్తోత్ర గీతము</u> (మాగ్నిఫికాత్)** (లూకా 1:46-55)

ఒకరు : నా హృదయము † ప్రభువును స్తుతించుచున్నది.

అందరు : నా రక్షకుడగు దేవుని యందు నా యాత్మ ఆనందించుచున్నది

ఒకరు : ఏలయన ఆయన తన దాసురాలి దీనావస్థను కటాక్షించెను. ఇక నుండి తరతరముల వారు నన్ను ధన్యురాలని పిలచెదరు.

అందరు : ఏలయన, సర్వశక్తిమంతుడు నా యెడల గొప్ప కార్యములు చేసెను. ఆయన నామము

పవిత్రమైనది.

ఒకరు : ప్రభువు పట్ల భయభక్తులు కలవారి మీద ఆయన కనికరము తరతరములవరకు ఉండును.

అందరు : ఆయన తన బాహుబలమును చూపి అహంకారుల దురాలోచన విచ్ఛిన్నము గావించెను.

ఒకరు : అధిపతులను ఆసనముల నుండి పడద్రోసి, దీనులను లేవనెత్తెను.

అందరు : ఆకలిగొన్నవారిని సంతృప్తి పరచి ధనవంతులను వట్టి చేతులతో పంపివేసెను.

ఒకరు : మన పితా మహులగు అబ్రహామునకు అతని సంతతి వారికి తరతరముల వరకు చేసిన వాగ్దానము ప్రకారము.

అందరు : తన కనికరమును బట్టి తన సేవకుడగు యిస్రాయేలునకు సహాయము చేసెను.



**త్రిత్వ స్తోత్రము:-**

ఒకరు : పిత, పుత్ర, పవిత్రాత్మకు మహిమ కలుగును గాక!

అందరు : ఆదిలో కలిగినట్లు ఇప్పుడును ఎప్పుడును సదాకాలము కలుగును గాక!

**ఆరంభ ఆలాపన (అంటిఫోన్)** :- (పర.గీ. 6:10)

అందరు : ఉషస్సు వలె చూపట్టుచు, ఈమె చంద్ర బింబమువలె సుందరముగా ఉన్నది. సూర్యబింబమువలె తేజోవంతముగా ఉన్నది. బారులు దీరిన సైన్యము వలె భీకరముగా ఉన్నది. ఈమె ఎవరు?

ఒకరు : ఏ పాపము లేక జననమొందిన ఓ మరియమ్మా!

అందరు : మీ శరణమునడుగు మా కొరకు ప్రార్ధించండి !

ఒకరు : ప్రార్ధించుదము :- పిత యొద్ద మాకు మధ్యవర్తియైన ఓ యేసుక్రీస్తు ప్రభువా మీ మాతయైన మహా పరిశుద్ధ కన్య మరియమ్మను,

మాకు తల్లిగాను, మీవద్ద మాకు మధ్యవర్తిగాను, నియమింప చిత్తగించితిరే! మీ వరప్రసాదముల నాశించెడు వారందరూ వాటిని ఆమెద్వారా పొంది సంతోషింప అనుగ్రహము పాలింప కరుణించండి

అందరు : ఆమెన్

(ఇక్కడితో ముగింపదలచినచో స్లీవ గుర్తు వేసుకొనవలెను, పిత పుత్ర పవిత్రాత్మ నామమున ఆమెన్)

<u>కడపటి వేడుకోలు</u> (సమావేశ అంత్య జపములు)

అందరు : పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఆమెన్

ఒకరు : సర్వేశ్వరుని పరిశుద్ధమాతా ! మీ శరణుగోరి, మీ దాపునకు పరిగిడివచ్చు మా యెడల విముఖులై యుండక మేము చేయు విన్నపములను ఆలకించండి మహిమ గల పరిశుద్ధ కన్యకా ! సకల విపత్తుల నుండి మమ్ము కాపాడండి.



అందరు : ఆమెన్

ఒకరు : (ప్రెసీదీయముకుగల మరియ బిరుదము పలుకును)

అందరు : మా కొరకు వేడుకొనండి

ఒకరు : నిర్మల మరియా ! సకల వర ప్రసాదముల మధ్యవర్తినీ.

అందరు : మా కొరకు వేడు కొనండి.

ఒకరు : పరిశుద్ధులైన మిఖాయేలు, గాబ్రియేలు అతి దూతలారా !

అందరు : మా కొరకు వేడుకొనండి.

ఒకరు : పరమండల శక్తి మంతులును, మరియమ్మ దళమైన సకల సన్మనస్కులారా !

అందరు : మా కొరకు వేడుకొనండి.

ఒకరు : పరిశుద్ధ స్నాపక యోహాను గారా!

అందరు : మా కొరకు వేడుకొనండి.

ఒకరు : అపోస్తులైన పేతురు, పౌలు లారా !

అందరు : మా కొరకు వేడుకొనండి.

**దళసమిష్టి విన్నపము (అందరు కలసి చెప్పుదురు)**

ఓ ప్రభూ ! మరియరాణి ధ్వజముక్రింద సేవచేయు మాకు మీయందు పరిపూర్ణ విశ్వాసమును, ఆ తల్లియందు సంపూర్ణమైన నమ్మకమును దయచేసి ప్రపంచమును జయింప కలుగునట్లు చేయండి.

ప్రేమతో రగిలెడి సజీవ విశ్వాసము మాకిచ్చి మీ ప్రేమ కొరకు మా పనులన్నింటిని చేయునట్లును, తోటి మానవులలో మీ దివ్య ముఖమును చూచి సేవించు నట్లును ప్రసాదించండి.

కొండవలె కదలని దృఢవిశ్వాసమును మాకిచ్చి, జీవిత బాధలలోను శ్రమలలోను నిరాశ నిస్పృహలలోను మేము సడలక, భయపడక, ధైర్య శాంతములతో నుండునట్లు దయ చేయండి.



మీ కొరకు, ఆత్మల రక్షణకొరకు గొప్ప పనులను చేపట్టి సాధించుటకవసరమైన సాహసోపేతమైన విశ్వాసమును మా కనుగ్రహించండి.

మా దళమునకు అగ్ని స్తంభమువలె ప్రకాశింపగల విశ్వాసమును అనుగ్రహించి, అది మమ్ము కలసికట్టుగా నడిపించునట్లు, మీ దివ్య ప్రేమాగ్ని జ్వాలలను అంతటా రగిలించునట్లును, జ్ఞానాంధకారములో మరణపు నీడలో నున్న వారికి వెలుగు చూపునట్లును, నులివెచ్చని బ్రతుకులో ఉన్నవారిని ఉజ్వల పరచునట్లును, పాపములో బందీలై జ్ఞాన చావులో ఉన్నవారు ఆత్మజీవము పొందునట్లును ఆ వెలుగు జీవములు శాంతి సమాధాన పథములో మమ్మునడిపించునట్లును చేయండి. ఇట్లు జీవిత సమరము సమాప్తి కాగా ఏఒక్కరము తప్పిపోవక మాదళము

వారెల్లరమును మీ ప్రేమమయ మహిమాన్విత
సామ్రాజ్యములో కలసి కొనునట్లుగా
అనుగ్రహించండి స్వామి, ఆమెన్.

గురువు లేక పెద్ద : మరణించిన మన మరియు
దళసభ్యుల ఆత్మలును, విశ్వాసులు మరియు
దిక్కులేని ఆత్మలును సర్వేశ్వరుని కృపచేత
సమాధానమందు విశ్రమించుదురు గాక!

అందరు : ఆమెన్ !

(వెంటనే గురువు ఆశీర్వదించెదరు. వారు
లేనిచో శ్లీవగుర్తు వేసుకొనవలెను)
(పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున ఆమెన్!)

గమనిక :

నూతన దళ ప్రమాణ గ్రంథము ప్రకారము
ముద్రించబడినది. సభ్యులు గమనించగలరు